# కపోసిస్ సార్కోమా (కె.ఎస్)

# KAPOSIS SARCOMA

Fact Sheet No. - 511

**కపోసిస్ సార్కోమా అనగా ఏమి?**

కపోసిస్ సార్కోమా (కె.ఎస్) కాన్సర్ లాంటి ఒక జబ్బు. ఈ వ్యాధి పెద్ద వయస్సు గల పురుషులలో ఎక్కువగా వస్తుంది. కె.ఎస్ బలహీనమైన రోగ నిరోధక శక్తి గల వ్యక్తులలో ఎక్కువగా వస్తుంది. కె.ఎస్ రావటానికి ముఖ్యమైన కారణం హెచ్.ఐ.వి. వ్యాధి. హెచ్.ఐ.వి ఉన్న రోగులలో కె.ఎస్ వచ్చింది అంటే ఎయిడ్స్‌గా మారుతుందని సూచన.

కె.ఎస్ సాధారణంగా చర్మం మీద, నోటిలోను, ముక్కులోను, కళ్ళలోని పై పొరమీద వస్తుంది. కె.ఎస్ ఊపిరితిత్తులలోకి, లివరు లేదా ప్రేగులలో కూడా వ్యాపిస్తుంది. కె.ఎస్ వ్యాధి వచ్చింది అంటే చిన్న చిన్న అనేక రక్త నాళాలు ఏర్పడతాయి. ఈ ప్రక్రియను ఆంజియోజనిసిస్ అంటారు. కె.ఎస్ హెర్పస్ సూక్ష్మ క్రిమిలోని హ్యూమన్ హెర్పస్ క్రిమి-8 అను క్రిముల వలన కలుగుతుంది.

కె.ఎస్ 20% మంది హెచ్.ఐ.వి కి మందులు వాడని ఎయిడ్స్ రోగులలో వస్తుంది. శక్తి వంతమైన ఆంటీ రిట్రోవైరల్ మందు వాడుట మొదలు పెట్టిన తరువాత కేస్ వ్యాధి 80% తగ్గిపోయింది. 2007 లో పరిశోధకులు హెచ్.ఐ.వి వ్యాధి అదుపులో ఉన్నప్పటికి సంక్రమించే కొత్త రకమైన కేస్‌ను కనుకొన్నారు. ఈ కొత్త రకమైన కేస్ అంత ప్రమాదకరం కాదు.

కేస్ వ్యాధి ఎక్కువగా పురుషులలో వస్తుంది. ఎయిడ్స్ వ్యాధిగా మారినప్పుడు మొదటగా కనిపించే లక్షణం కేస్. ఇది మొదట చర్మం మీద మచ్చలగా లేదా పొక్కులగా వస్తుంది. తెల్లని చర్మం మీద ఎరుపురంగు పొక్కులు లేదా నల్ల చర్మం మీద నల్లని పొక్కులుగా వస్తుంది. ఈ పొక్కులు ఎక్కువగా ముఖం లేదా కాళ్ళు చేతుల మీద వస్తాయి.

చర్మం మీద వచ్చే కేస్ వ్యాధి అంత చనిపోయే ప్రమాదకరం కాదు. కాని కేస్ వలన కాళ్ళ మీద పాదాల మీద వచ్చే పుండ్ల వలన నడవటం కష్టం అవుతుంది. కేస్ శరీరంలోని ఇతర అవయవాలకు వ్యాపించినప్పుడు అది ప్రమాదకరంగా మారుతుంది.

కేస్ వలన పుండ్లు నోటిలో వచ్చినట్లయితే నమలడం తినడం కష్టం అవుతుంది. కడుపులో, మరియు ప్రేగులలో వచ్చినట్లయితే రక్తం వస్తుంది. కె.ఎస్. పుండ్లవలన చమట గ్రంధులు పూడిపోతే చేతుల మీద, కాళ్ళమీద, ముఖం మీద వాపులు వస్తాయి. ఇది ఊపిరితిత్తుల మీద వచ్చినప్పుడు చాలా ప్రమాదకరంగా ఉంటుంది. దీనివలన దగ్గు ఊపిరి ఆడకపోవుట వంటి సమస్యలు కల్గుతాయి, మరియు ఊపిరితిత్తులలో నీరు చేరి అది చాలా ప్రమాదకరం అవుతుంది.

చర్మం మీద వచ్చిన పుండ్లను, చూసి కె.ఎస్. వ్యాధిని తేలికగా గుర్తించవచ్చును. అవి పలుచగా నొప్పి లేకుండా ఉంటాయి. వాటి వలన దురద కూడా ఉండదు, దీని వలన వచ్చే పొక్కులు పెద్ద పుండ్లుగా అయి అన్నీ కలిసిపోతాయి. ఆ పుండ్లు వచ్చిన చర్మంలో చిన్న భాగం తీసి బైఆప్సీ చేసి కె.ఎస్. అని నిర్ధారిస్తారు.

**కె.ఎస్ కి వైద్యం :** శక్తివంతమైన ART మందులు కె.ఎస్ కు వైద్యం చేయుటకు బాగాపనిచేస్తాయి. చాలా మంది రోగులలో ART వలన పుండ్లు అన్నీ బాగా నయమౌతాయి. మరియు చర్మం మీద మచ్చలు కూడా పడ్తాయి. ART మందులతోపాటు చర్మం మీద మరియు ఇతర భాగాలలో వచ్చిన కె.ఎస్ కు వైద్యం చేయుటకు వేరే మందులు కూడా వాడతారు. చర్మం మీద వచ్చినప్పుడు చాలా కొంచెం పుండ్లు ఉంటే దానికి ప్రత్యేకించి వైద్యం అవసరం లేదు. చర్మము మీద పుండ్లును వైద్యం చేయుటకు

1. లిక్విడ్ నైట్రోజన్‌తో గడ్డ కట్టిస్తారు.
2. రేడియేషన్ ద్వారా వైద్యం చేస్తారు
3. ఆపరేషన్ ద్వారా కోసేస్తారు.
4. యాంటీ కాన్సర్ మందులు వేస్తారు, లేదా ఇంటరో ఫెరాన్ మందులు వాడతారు.
5. పాంట్రైటెన్ మందు వాడతారు.

ఈ పైన సూచించిన మందులు చర్మం మీద వచ్చిన కె.ఎస్. పుండ్లకు మాత్రమే ఉపయోగ పడతాయి. వైద్యం తరువాత చర్మం మీద ఈ పుండ్లు మరల తిరిగి వచ్చే అవకాశాలు ఉన్నాయి.

ఒక వేళ కె.ఎస్.ఇతర శరీర భాగాలకు కూడా వ్యాపించినప్పుడు మొత్తం శరీరం వైద్యం చేయుటకు ఉపయోగించాలి. కొన్నిసార్లు ART మందులు ఒక్కటే సరిపోవు. అటువంటప్పుడు డాట్స్ రూబిసిమ్ (Doxil) డేనో రూబిసిన్ వంటి (Taxol) ఇతర మందులు కూడా వాడాలి.

డాక్సిల్ మరియు డేనోజోమ్ వంటి యాంటి కాన్సర్ మందులు ''లిపోసోమల్'' రూపంలో లభిస్తాయి. లిబోసోమల్ రూపం అనగా మందుల కొవ్వు బుడగల రూపంలో ఉంచుతారు. (liposome) ఈ రూపంలో ఉన్నప్పుడు మందులు శరీరంలో చాలా కాలం ఉంటాయి మరియు ఆ మందుల అవసరం ఉన్న చోటికి కదిలి వెళ్తాయి. ఈ రకమైన మందుల వలన ఇతర ప్రభావాలు కూడా తక్కువ.

**కె.ఎస్ ను నిరోధించవచ్చునా? :** హెచ్.ఐ.వి క్రిమి ఎలా వ్యాపిస్తాయో అలా ఇవీ లైంగిక సంసర్కం ద్వారా వ్యాపించవచ్చును. శక్తివంతమైన రోగ నిరోధక శక్తి ఉన్న వారికి ఇవి అదుపులో ఉంటాయి. శక్తివంతమైన యాంటిరిట్రా వైరల్ మందుల వలన రోగ నిరోధక శక్తిని బలపరిచి కె.ఎస్ ను నిరోధించ వచ్చును.

**కె.ఎస్. పరిశోధనలు :** కొత్తగా తయారు అయే రక్తనాళాలను అపేందుకు పరిశోధనలు జరుగుతున్నవి.

**మెనోకొలోనల్ ఆంటీబాడీస్ :** ఇది జెనిటిక్ ఇంజనీరింగ్ ద్వారా తయారు చేస్తున్నారు.

**ముగింపు సమాచారం :** ఏ.ఆర్.టి వైద్యం తీసుకొని 20% ఎయిడ్స్ రోగులలో కె.ఎస్ వస్తుంది. ఇది హెర్పస్ అను పిలువ బడే కకజ-8 క్రిముల వలన కలుగుతుంది.

యాంటీ రిట్రావైరల్ మందులు కె.ఎస్‌కు కూడా పనిచేస్తాయి. చర్మం మీద వచ్చే కె.ఎస్ వ్యాధిని అనేక విధాలుగా వైద్యం చేయవచ్చును మరియు అది అంత ప్రమాదకరమైన ఆరోగ్య సమస్య కాదు. శరీరంలోని ఇతర భాగాలకు కేస్ సోకితే అది ప్రమాదకంగా మారుతుంది. మరియు దీనిని యాంటీ క్యాన్సర్ మందులతో వైద్యం చేస్తారు.

ఒకవేళ మీ చర్మం మీద ఎవైనా కొత్త నల్లని మచ్చలు కనిపిస్తే తప్పనిసరిగా వైద్యుడను సంప్రదించి కె.ఎస్‌కు పరీక్షలు చేయించుకోండి.